రేపు గ్రీవెన్స్ సెల్ రద్దు

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 3 : మానుకోట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌సెల్‌ను ఈనెల 5న 'స్వచ్ఛదనం- పచ్చదనం' ప్రారంభాన్ని పురస్కరించుకుని సోమవారం రద్దుచేస్తున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం



స్నేహమంటే ఇదేరా..


- చెరిగిపోని మధుర జ్ఞాపకం
- ఎన్నటికీ వీడని బంధం

ప్రపంచంలో ధనం, సంపద లేనివాళ్లు ఉండొచ్చు కానీ స్నేహితులు లేనివారు ఉండరు. బాల్యం మొదలు వృద్ధాప్యం వరకు ఆయా దశల్లో అనేక మంది స్నేహితులవుతుంటారు. మన చుట్టు పక్కల ప్రాంతాలు, స్కూలు, కాలేజీ, పని చేసే ప్రదేశాలు.. ఇలా ప్రతీ చోట ఎందరో పరిచయమవుతుంటారు. కానీ వారిలో కొందరు మాత్రమే మిత్రులవుతారు. వీరిలో ఇంకొందరు చిరకాల స్నేహితులుగా మిగులుతారు. ఆప్త మిత్రులుగా వెంట నిలుస్తారు. మన గమ్యానికి దిక్సూచిగా నిలుస్తూ కష్టాల కడలిలో వెన్నంటి ఉంటారు. అందుకే స్నేహితుడు అంటే ఒక భరోసా.. ఒక నమ్మకం.. ఒక ఆలంబన.. ఒక స్ఫూర్తి ప్రదాత కూడా. అంతే కాదు కన్నవారితో, కట్టుకున్నవారితో, తోడబుట్టినవారితో సైతం చెప్పలేని విషయాలను కూడా స్నేహితులతో చెప్పుకోగలుతామంటే స్నేహం గొప్పతనం అది. ఎంతో అందమైన.. అపురూపమైన.. విలువైన స్నేహాన్ని పొందడం ఓ అదృష్టంగా చెబుతుంటారు. స్నేహానికి హద్దులు లేవు. పరిమితులు అంతకన్నా లేవు. వయోబేధం లేదు. ఆస్తి, అంతస్థు, హోదా, అధికారం ఇవేవీ అడ్డు కావు. మంచి స్నేహితుడు తోడుగా ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నది జగమెరిగిన సత్యం.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

వివరాలు : 7లో..

ఆంధ్రజ్యోతి సందర్భం





కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు



గణపురం మండలం గాంధీనగర్ గుట్టపై మొక్క నాటుతున్న మంత్రులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో యువతకు ఉపాధి
- భూపాలపల్లి జిల్లాలో రెండు బ్యారేజీలున్నా ఎకరానికి కూడా నీరివ్వలేదు..
- నెలాఖరులోపు రుణ మాఫీ ప్రక్రియ పూర్తి
- ఇచ్చిన ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపనలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, సీతక్క

గణపురం, ఆగస్టు 3: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ధనసరి సీతక్క పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్ గుట్టల వద్ద ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎంపీ కడియం కావ్య, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలతో కలిసి తొలుత వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

అనంతరం ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడారు. జిల్లాలో ఇండస్ట్రీయల్ పార్కుతో అభివృద్ధి మరింత జరిగి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సుమారు 60 ఎకరాల్లో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజల దీవెనలతోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



రాష్ట్ర ప్రజల దీవెనలతోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాలో పేదోడి ఆలోచనలకు అనుగుణంగా ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు కానుందన్నారు. రైతులను రాజుగా చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలను తూచా తప్పకుండా రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు ఇన్సూరెన్స్, విత్తనాల సబ్సిడీలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ఏ వేదిక ఎక్కినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం గురించి చెప్పారని, సొంత నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లను పేపర్లలో ఫొటోలు వేయించుకుని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ 1.50 లక్షల ఇళ్లు మాత్రమే నిరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 4.50 లక్షల ఇళ్లు నిర్మించబోతుందని పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో తెలంగాణ పేరు కూడా ఎత్తకుండా తొండాట ఆడుతుందన్నారు. ఈ నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లాలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీరివ్వలేదన్నారు. అశాస్త్రీయంగా బ్యారేజీలు నిర్మించగా అవి కుంగిపోతే కాంగ్రెస్ కుట్ర చేసిందని అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ కుట్రచేసే ఉంటే అక్కడ పునాదే పడేది కాదని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో 63కోట్ల ప్రయాణాలు జరిగాయని తెలిపారు.

మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తాం అంటే ప్రతిపక్షాలు నవ్వారని, ఈ రోజు కోటి మంది స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులుగా చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను కూడా పెంచుతామని, ఐటీ అధిపతులతో మాట్లాడి ఐటీ కంపెనీలు కూడా తీసుకువస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి ప్రజలను అధికారులు, నాయకుల చుట్టూ తిరగకుండా చేస్తామన్నారు.

పదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు : మంత్రి సీతక్క

బీఆర్ఎస్ ఉద్యోగాల నినాదందో తెలంగాణ ఉద్యమం చేశామని చెప్పి.. రాష్ట్రం, ప్రభుత్వం వచ్చాక పదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఉపాధి అవకాశాల వేటలో చాలా మంది పట్టణాల బాట పడుతున్నారని, ఇలా గ్రామీణ ప్రాంతాల్లో



ఇండస్ట్రీయల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ములుగులో కూడా నేషనల్ హైవేకు దగ్గరలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రుణమాఫీ జరిగిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. అధికారం పోయిందనే అక్కసుతో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, అనేక హామీలు ఇచ్చి ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.

స్కిల్ ఇండియా పేరుతో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించామన్నారు. ఇటీవల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంటుందని ఆకాక్షించారు.

కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలజగ్గారెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

భారీ స్థాయిలో గంజాయి పట్టివేత

- ఇద్దరు అరెస్టు, పరారీలో ముగ్గురు
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, ఆగస్టు 3: వరంగల్ కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో గంజాయిని టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు శనివారం పట్టుకున్నారు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని రూ.64లక్షల విలువైన 256 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలు వెల్లడించారు. గంజాయి స్మగ్లింగ్ జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు నర్సంపేట సమీపంలోని కమలాపూర్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. అటుగా కారులో వస్తున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను గమనించి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఆయన అన్నారు. వారిని అడ్డగించిన పోలీసులు పట్టుకునే ప్రయత్నం చేయగా భూపాలపల్లికి చెందిన బానోత్ బాబు కుమారస్వామి, నస్కురి కుమారస్వామి పట్టుబడగా మహబూబాబాద్‌కు చెందిన జలేందర్, భూపాలపల్లికి చెందిన అంగోతు రాజేందర్, తూర్పుగోదావరికి చెందిన ముకుంద్ పరారైనట్లు కమిషనర్ తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి గంజాయితో పాటు కారు, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులు డ్రైవర్ వృత్తి చేస్తూ పరారైన ముగ్గురితో కలిసి ఆంధ్రాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేవారని ఆయన తెలిపారు. ఇదే క్రమంలో 256 కిలోల గంజాయి ఆంధ్రాలో గంజాయి కొనుగోలు చేసి 128 ప్యాకెట్లు చేసి కారులో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

ఈ విలేకర్ల సమావేశంలో డీసీపీ రవిందర్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, ఎస్‌బీ ఏసీపీ జితేందర్‌రెడ్డి, సీఐలు రవికుమార్, సార్ల రాజు, రమణమూర్తి, ఎస్‌ఐలు శరత్ కుమార్, భాను ప్రకాశ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు. కాగా, గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్, నర్సంపేట ఏసీపీలు, సిబ్బందిని ఈ సందర్భంగా సీపీ అభినందించారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

రైతులు విద్యుత్ భద్రతలు పాటించాలి

- ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్

కేసముద్రం, ఆగస్టు 3 : రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ పరికరాలపై అవగాహనతో భద్రతా చర్యలు పాటించాలని ట్రాన్స్‌కో మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్లపల్లి విజయ్‌కుమార్ సూచించారు. సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఐఏఎస్ ఆదేశాలతో

మిగతా 8వ పేజీలో..

పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

మహబూబాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై అభిప్రాయాలను ఈ నెల 23 వరకు సమర్పించాలని సూచించారు. హైదరాబాద్ నుంచి ఆయన భూ సమస్యల పరిష్కారంపై పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా శనివారం సమీక్షించారు. పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి పరిష్కరించాలని సూచించారు.

ఈ సందర్భంగా నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం, ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందన్నారు. నూతన చట్టం ముసాయిదా సెక్షన్ 4 ప్రకారం ఆర్వోఆర్ రికార్డు రూపకల్పన అందుబాటులో ఉన్న రికార్డు సవరణకు అవకాశం ఉందని తెలిపారు. గత చట్టం కిందనిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్-6 వెసులుబాటు కల్పించిందని, సీసీఎల్ఏ వెబ్‌సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని చెప్పారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ప్రజలు తమ సలహాలు, సందేహాలు, అభిప్రాయాలను సీసీఎల్ఏ వెబ్‌సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror.rev@telangana.gov.in మెయిల్‌ద్వారా ఈనెల 23 వరకు తెలియజేయాలని తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూడివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి క్షేత్రస్థాయిలో ఉన్న భూసమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందజేయాలన్నారు ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనల మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని చెప్పారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమల్లోకి వచ్చేలోపు పెండింగ్ ధరణి దరఖాస్తులు పరిష్కరించాలని మరో మూడు వారాల వ్యవధిలో పూర్తిస్థాయిలో దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ధరణి ద్వారా తిరస్కరించిన పక్షంలో తప్పనిసరిగా కారణాలనుతెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న అద్వైత్‌కుమార్‌సింగ్

సెర్ప్ ఏపీఎం పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

- కార్యాలయంలో ఏర్పాట్లు లేకపోవడంతో మండిపాటు
- మండల మయూరి సమాఖ్య వార్షికోత్సవ సభ రద్దు

నెల్లికుదురు, ఆగస్టు 3 : సెర్ప్ ఏపీఎం వరదయ్య పనితీరుపై ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన నెల్లికుదురులోని సెర్ప్ కార్యాలయంలో శనివారం జరిగింది. సెర్ప్ కార్యాలయంలో మండల మయూరి సమాఖ్య 15వ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. సభలో ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడంతో ఏపీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ సంఘాల సభ్యులకు, మహిళలకు కుర్చీలు లేకపోడంతో సభలో నిలబడ్డారని మండిపడ్డారు. మండల సమాఖ్యలో డబ్బులు ఉన్నప్పటికి సభ ఘనంగా నిర్వహించాల్సి ఉండగా, అరకొర వసతుల మధ్య సభ నిర్వహిస్తున్నారని.. ఏపీఎం వరదయ్యపై చర్యలు తీసుకుంటామని, సభనుంచి ఎమ్మెల్యే వెళ్లిపోయాడు. దీంతో వార్షికోత్సవ సభ అర్ధాంతరంగా రద్దు అయింది. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళసంఘాలను బలోపేతం చేయడానిక కృషి చేస్తుందని, అధికారులు నిర్లక్ష్యంతో సంఘాల అభివృద్ధి జరగడంలేదన్నారు. వార్షికోత్సవ సభకు ఆహ్వానించి సక్రమంగా ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నామామాత్రంగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారని మడ్డిపడ్డారు.సభలో మహిళల అభివృద్ధిపై చర్చించాలనుకున్నానని వారి సమస్యలు తెలుసుకుందామని వచ్చానని, సరైన ఏర్పాట్లు లేకపోవడంతో సభ రద్దుచేయవలసి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లనున్నట్లు తెలిపారు. అధికారులు పనితీరు మార్చుకొని చిత్తశుద్ధితో మళ్లీ సభ నిర్వహిస్తే హాజరవుతానని సభ్యులకు హామీ ఇచ్చి ఎమ్మెల్యే వెళ్లిపోయారు.



ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

2 అంతస్తుల భవనం అమ్మబడును

మహబూబాబాద్ పట్టణంలో గల "యాక్సిస్ బ్యాంక్" ఎదురుగా గల గల్లీలో "మిల్ట్రీ హాస్పిటల్" అను పేరుగల భవనం గ్రౌండ్ ఫ్లోర్ (G+2) మరియు 1,2 (G+2) అంతస్తు గల భవనం అన్ని హంగులతో కూడిన 100% వాస్తుగల 476 చదరపు గజాలు గల భవనం అమ్మబడును. పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించండి.

Cell : 8142280051, 6304677978

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY

ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి

బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-

ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs. 220/-

సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...

వివరాలకు సంప్రదించగలరు

హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232





శాతవాహన, గోల్కొండ రైళ్ల బంద్

పద్మావతి, చార్మినార్, సింహపురి రైళ్ల దారి మళ్లింపు

గిర్మాజీపేట, ఆగస్టు 3: విజయవాడ రైల్వేస్టేషన్- విజయవాడ న్యూ పశ్చిమ క్యాబిన్ మధ్య జరుగుతున్న మూడో లైన్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు కొన్ని రైళ్లను రద్దు చేసింది. అలాగే శుక్రవారం నుంచి మరికొన్ని రైళ్లను వరంగల్ రాకుండా దారి మళ్లించింది. ప్రతీరోజు సికిందరాబాద్- వరంగల్- గుంటూరు మధ్య రాకపోకలు సాగిస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్- వరంగల్- విజయవాడ మధ్య రాకపోకలు సాగిస్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్, డోర్నకల్- విజయవాడ రైల్వేసేషన్ మధ్య రాకపోకలు సాగిస్తున్న డోర్నకల్- విజయవాడ పుష్‌పుల్ రైళ్లను పూర్తిగా రద్దు చేశారు. రైళ్ల రద్దు, దారి మళ్లింపు దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగించి రైల్వేకు సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.

పలు రైళ్ల దారిమళ్లింపు

సికింద్రాబాద్ నుంచి వరంగల్ మీదుగా తిరుపతి, గుడూరు, చెన్నై సెంట్రల్ మధ్య రాకపోకలు సాగిస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్, పద్మావతి, సింహపూరి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వరంగల్‌కు రాకుండా దారి మళ్లించారు. ప్రస్తుతం పంగిడిపెల్లి -కాజీపేట, వరంగల్-విజయవాడ-తెనాలి మీదుగా నడుస్తున్న ఈ రైళ్లను పంగిడిపల్లి- గుంటూరు- తెనాలి మీదుగా దారి మళ్లించారు. దీంతో కృష్ణా ఎక్స్‌ప్రెస్, పద్మావతి, సింహపురి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈనెల 10వ తేదీ వరకు వరంగల్‌కు రావని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

శ్రావణ మాసంలో అదనపు బస్సులు

రీజినల్ మేనేజర్ డి.విజయభాను


బాలసముద్రం, ఆగస్టు3: వచ్చే శ్రావణ మాసంలో ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సులను నడపనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగసు 5వ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభమవుతున్నందున ఈ మాసంలో ఎక్కువ సంఖ్యలో శుభకార్యములు, వివాహముహూర్తములు ఉండడంతో ప్రయాణికులకోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అద్దె బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల ద్వారా రాజధాని, సూపర్‌లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, ఏసీ, నాన్‌ఏసీ బస్సులు కోసం ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని అన్నారు. హనుమకొండ-9949857692, 9959226049, వరంగల్-1- 7382855793, 9959226047, వరంగల్-2-7382856145, 9959226048, జనగామ 7382852818, 9959226050, పరకాల 9705479088, 9959226051,భూపాలపల్లి 8978704061, 9959226707, నర్సంపేట 7382854074, 9959226052, మహబూబాద్ 9948214622, 9959226054, తొర్రూరు 7382855078, 9959226053 నెంబర్లలో అద్దె బస్సులు కోసం సంప్రదించాలని రీజినల్ మేనేజర్ తెలిపారు.


















ట్రెండ్ మారినా.. ఫ్రెండ్ మారడు..



తరాలు మారినా చెరగని జ్ఞాపకం

నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం

హనుమకొండ (ఆంధ్రజ్యోతి)/లింగాలఘణపురం, ఆగస్టు 3: నిక్కరు నుంచి జీన్స్ ప్యాంట్‌కి ఎదిగినా.. కాన్వెంట్ నుంచి కాలేజీకి మారినా.. పెన్సిల్ నుంచి పెన్‌డ్రైవ్ దాకా వచ్చినా.. నోట్‌బుక్ నుంచి ఫేస్‌బుక్‌కు ఎదిగినా.. ట్రెండ్ మారినా ఫ్రెండ్ మాత్రం మారనే మారడు.. ల్యాండ్ లైన్ నుంచి స్మార్ట్‌ఫోన్‌కు వచ్చినా మాటల్లో చిలిపితనం మారదు.. మొట్టికాయ నుంచి గట్టిపంచ్‌లోకి మారినా నొప్పిలేని తియ్యందనమే ఒక అందమైన ఫ్రెండ్‌షిప్.. టెక్నాలజీ పెరిగినా.. ట్రెండ్ మారినా ఫ్రెండ్‌లోని స్పెల్లింగ్ మారదు.. స్నేహంలోని ఫీలింగ్ అంతకంటే మారదు. ఏ సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల నుంచి నేటి వరకు అదే 'సోపతి' కొనసాగుతోంది. కుల, మత బేధం అంతకన్నా ఎరుగనిది.. బంధుత్వం కన్నా గొప్పది స్నేహమొక్కటే. అనునిత్యం మనల్ని ప్రోత్సహిస్తూ ఆనంద డోలికల్లో ముంచేస్తూ దుఃఖాల ఎడబాటుతో సన్మార్గంలో నడిపించేవాడే నిజమైన స్నేహితుడు. ఫ్రెండ్ షిప్‌డే నాడు ఒకరినొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, శుభాకాంక్షలు తెలుపుకోవడం కొన్నేళ్ల నుంచి ఆనవాయితీగా వస్తోంది. మార్కెట్‌లో పలు రకాల గ్రీటింగ్ కార్డులు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు లభ్యమవుతున్నాయి. ఒకప్పుడు న్యూ ఇయర్, ఫ్రెండ్‌షిప్ వాలెంటైన్‌డేకు గ్రీటింగ్స్‌కు స్వయంగా ఇచ్చిపుచ్చుకునేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది.. ఆధునిక సొబగులు అరచేతిలో ప్రత్యక్షమవుతున్నాయి. సోషల్‌మీడియా దూరతీరాల్లో ఉన్న స్నేహాలను ఒక్కటి చేస్తోంది.

సోషల్ మీడియాతో చేరువవుతున్న స్నేహం

ఒకప్పుడు పాఠశాలను.. కళాశాలను విడిచిన స్నేహం మళ్లీ ఎప్పుడు ఎక్కడ కలుస్తుందో చెప్పలేకుండా ఉండేది. పండుగలకో పబ్బాలకో సొంతూరికి వస్తే తప్ప చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం కష్టసాధ్యంగా ఉండేది. వర్తమాన సాంకేతిక యుగం ఆధునిక ప్రపంచాన్ని అడుగడుగునా శాసిస్తోంది. అంతేకాదు.. ఎల్లలు దాటిన స్నేహాన్ని దగ్గర చేస్తుంది. సోషల్‌మీడియా పేరిట అల్లంత దూరాన ఉన్న బాల్యస్నేహితుడి ఆత్మీయ పరిమళాలు స్మార్ట్ ఫోన్‌ద్వారా దగ్గర అవుతున్నాయి.

ఆపదలో భరోసా.. ఆత్మీయతకు చిరునామా..

ఆపదలో ఉన్నవాడికి భరోసా.. ఆత్మీయతకు చిరునామా కలిగినవాడే అసలైన స్నేహితుడు.. అవసరం కోసం దగ్గరకు వచ్చి అవసరం తీరాక అడ్రస్ లేకుండా పోయేవాడు స్నేహితుడు కానే కాడు.. మిత్రుడికే కాదు.. మిత్రుడి కుటుంబ సభ్యులకైనా సరే ఆపద వస్తే తానున్నానంటూ ఆపద్బంధువులా వచ్చి ఆదుకునే స్నేహితులు ప్రతీ వ్యక్తికి కనీసం నలుగురైనా ఉంటారు. అలాంటి స్నేహితులు లేకపోవడం నిజంగా ఒక దురదృష్టకరమే.. ఆపదలో ఆదుకునే స్నేహితులే లేరనుకుంటే అది స్నేహానిది కాదు పొరపాటు.. స్నేహం చేస్తున్న వ్యక్తులది అనుకోవాలే తప్ప స్నేహాన్ని నిందించాల్సిన పనిలేదు. తాళికట్టిన భార్యకు సైతం చెప్పుకోలేని రహస్యాలను ఆత్మీయ స్నేహితులతో పంచుకొని బాధలను చెరిపేసుకుంటారు. అదీ స్నేహబంధానికి ఉన్న గొప్పతనం.

భిన్నతేదీల్లో స్నేహితుల దినోత్సవం

స్నేహితుల దినోత్సవానికి భిన్న తేదీలు ఉన్నాయి. హాల్‌మార్క్ కార్డ్‌ల వ్యవస్థాపకుడు జాయిస్ హాల్ 1919లో స్థాపించిన ఫ్రెండ్‌షిప్ డే వివిధ దేశాల్లో వేరు వేరు తేదీల్లో జరుపుకొంటున్నారు. 2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30ని ఫ్రెండ్‌షిప్ డేగా గుర్తించింది. అయితే ప్రజలు, దేశాలు, సంస్కృతులు, వ్యక్తుల మధ్య స్నేహం శాంతి ప్రయత్నాలను ప్రేరేపిస్తుందన్న భావనతో యూఎన్ జనరల్ అసెంబ్లీ 2011లో అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని ప్రకటించింది. అయితే మెక్సికో, ఈక్వెడార్ లాంటి పలు దేశాలు ఫిబ్రవరి 14న స్నేహ దినోత్సవాన్ని జరుపుకుంటుండగా సింగపూర్‌లో ప్రజలు ఏప్రిల్ మూడో వారంలో స్నేహ దినోత్సవాన్ని పాటిస్తారు. ఇక మనదేశం సహా అనేక దేశాల్లో ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు తేదీల్లో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నా స్నేహం గొప్పతనం, స్నేహబంధాలను మాత్రం అందరూ ఒకేలా గౌరవిస్తారు.

మిత్రుడి కూతురు చదువుకు స్నేహితుల తోడ్పాటు



స్నేహితుడి కుమార్తెకు స్కూల్‌ఫీజు ఇస్తున్న మిత్రులు (ఫైల్)

కేసముద్రం: కేసముద్రం మండలం వెంకటగిరికి చెందిన గాండ్లఅశోక్ 2018లో అనారోగ్యంతో మృతి చెందాడు. అంతకు ముందే అశోక్ భార్య మృతి చెందడంతో వారి కూతురు శివాని తల్లిదండ్రులు లేక నర్సంపేటలోని అమ్మమ్మ ఇంటి వద్ద ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. 1996-97లో అశోక్‌తో కలిసి పదోతరగతి చదివిన స్నేహితులు ఆయన కూతురు శివాని చదువు బాధ్యతను తీసుకున్నారు. అశోక్ మృతి చెందిన నాటి నుంచి ఐదేళ్లుగా ఏటా ఆమె విద్యకు అయ్యే పూర్తి ఖర్చును వారే భరిస్తున్నారు. ఈ ఏడాది కూడా రూ.45వేలను చెల్లించారు. ఐదేళ్లుగా స్నేహితుని కుమార్తె చదువుకోసం సహకరిస్తున్న ఈ మిత్రులను పలువురు అభినందిస్తున్నారు. అంతేకాకుండా 2018లో అశోక్ ఇద్దరు కూతుళ్లకు రూ.లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

స్నేహితుడు అనారోగ్యం పాలైతే రూ.50వేలు



అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి రూ. 50వేలు అందజేస్తున్న బాల్యమిత్రులు

లింగాలఘణపురం మండలం నవాబుపేట జడ్పీహైస్కూల్ 2002-03 బ్యాచ్‌కు చెందిన పటేల్‌గూడెం యువకుడు వెంకటేశ్ అనారోగ్యం పాలుకావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండగా బాల్య స్నేహితులు అంతా కలిసి రూ.50వేల ఆర్థిక సాయం అందించి తామున్నామంటూ భరోసాగా నిలిచారు. స్నేహబంధాలకు ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే.. ఇంకా అనేకంగా స్నేహితులకు అండగా నిలుస్తూ స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటూ నిరూపిస్తున్నారు.

బాల్యస్నేహితులను మరిచిపోవద్దు

వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను



బాలసముద్రం: బాల్యస్నేహితులను ఎవరూ మరిచిపోవద్దు. మేము ఇప్పటికీ ఫోన్ చేసి చిన్ననాటి విషయాలను మాట్లాడుకుంటాం. స్నేహితులతో మాట్లాడితే మనసు ఎంతో తేలికగా ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులతో కంటే స్నేహితులతోనే అన్ని విషయాలు మాట్లాడుకుంటాం. ఉద్యోగాలలో స్థిరపడిన స్కూల్, కాలేజీ ఫ్రెండ్స్‌తో వారానికోసారి కలిసి సరదాగా మాట్లాడుకుంటాం. నేను రీజినల్ మేనేజర్‌గా, నా ఫ్రెండ్ కండక్టర్‌గా ఒకే దగ్గర పని చేస్తున్నాం. మామధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవు. బాల్య స్నేహితులతో కలిసి ఈమధ్యనే పూర్వవిద్యార్థుల సమావేశంలో కలిసి పాత రోజులు గుర్తు చేసుకున్నాం.

కల్మషం లేనిది స్నేహబంధం

ఎం.జితేందర్‌రెడ్డి, ఎస్‌బీ ఏసీపీ



వరంగల్ క్రైం : కల్మషం, లాభాపేక్ష లేనిది కేవలం స్నేహబంధం మాత్రమే. మంచి స్నేహితులున్నవారు ఉన్నతస్థితికి ఎదుగుతారు. మన కష్టసుఖాల్లో స్నేహితులు పాలుపంచుకుంటారు. కుటుంబసభ్యులకు చెప్పుకోలేని విషయాలను స్నేహితులతో పంచుకుంటాం. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా ఈర్ష్య పడకుండా ప్రోత్సహించేవారు స్నేహితులు. నా కష్ట సుఖాలను స్నేహితులతో, వారి కష్టసుఖాలు నాతో పంచుకుంటాం. సమయం దొరికినప్పుడల్లా మాట్లాడుతుంటాం. వీలున్నప్పుడు కలుసుకుంటాం.

మా స్నేహితులకు సేవాభావం ఎక్కువ

డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి, ప్రముఖ యూరాలజిస్టు



వరంగల్ మెడికల్: మా చిన్ననాటి స్నేహితులందరికీ సేవా భావం ఎక్కువ. ప్రజలకు ఏదో చేయాలనే తపన ఉండేది. పేదల కోసం ఆస్పత్రి పెట్టి సహాయం చేయాలనే కోరిక ఉంది. అందుకోసమే గ్లోబల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాం. ఈ ఫౌండేషన్ ద్వారా పేదలకు న్యాయం చేయాలని అనుకుంటున్నాం.

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 45వ రోజు



PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 6వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు

హనుమకొండ, వరంగల్ జిల్లాలను
ఏకం చేయాలి

వరంగల్ మహా నగర అభివృద్ధికి మరో పోరాటం

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

వడ్డేపల్లి, ఆగస్టు 3: హనుమకొండ, వరంగల్ జిల్లాలను ఏకం చేయాలని, వరంగల్ మహానగర అభివృద్ధికి మరో పోరాటం చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అభిప్రాయపడ్డారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ భవన్‌లో వరంగల్ మహానగర పునర్నిర్మాణం, పరిపాలన సౌలభ్యం అభివృద్ధిపై ముప్పిడి సంపత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయనతో పాటు మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు, తెలంగాణ ఉద్యమకారులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, గుడిమళ్ల రవికుమార్, ఫోరం ఫర్ బెటర్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం చారిత్రక వరంగల్ జిల్లాను ఇష్టారాజ్యంగా ఆరు ముక్కలు చేసి ఆరు జిల్లాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఫలితంగా వరంగల్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. గత సీఎం కేసీఆర్ చారిత్రక నగరాన్ని ఆరు ముక్కలుగా విచ్ఛిన్నం చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ఉద్యమ నాయకత్వాన్ని రాజకీయ చైతన్యాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన ద్రోహాన్ని ప్రస్తుత పాలకులు సమీక్షించి వరంగల్, హనుమకొండ జిల్లాలను ఏకం చేసి అభివృద్ధి చేయాలని కోరారు.

ఉత్తర తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కేంద్రమైన వరంగల్, ఉత్తర తెలంగాణకు విద్యాకేంద్రమైన హనుమకొండ, దక్షిణ భారత దేశానికి రైల్వే కేంద్రమైన త్రినగరి వరంగల్ మహా నగరాన్ని ఏకం చేయడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. నగరమంటే పారిశ్రామిక ప్రాతినిథ్యం కలిగి ఉండాలని, పాలన సౌలభ్యం అంటే ప్రజలకు జీవన అవసరాలను మెరుగుపర్చేదిగా ఉండాలని పేర్కొన్నారు. అందుకు భిన్నంగా రాజకీయ, వ్యాపార వర్గాల మేలు కోసం జిల్లాలను ఏర్పాటు చేసి మహా నగరాన్ని విభజించారని దుయ్యబట్టారు. దక్షిణ భారత దేశాన్ని ఏలిన వరంగల్ కేంద్రాన్ని చారిత్రిక ఆనవాళ్లు లేకుండా చేయడమే కాకుండా అభివృద్ధిలో హనుమకొండ 30వ స్థానంలో ఉందని తెలిపారు. పాత జిల్లాల కేంద్రాలు అభివృద్ధి కేంద్రాలుగా ఉండేవని, కొత్త జిల్లాలతో ఆ అభివృద్ధి కుంటుపడిందని స్పష్టం చేశారు. మహానగరాలకు రావల్సిన జాతీయ స్థాయి నిధులు, సంస్థలు రాకపోవడం వల్ల వరంగల్ మహా నగర అభివృద్ధి వెనుకబడి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఒక హైదరాబాద్ మహా నగరానికి మాత్రమే తరలిపోయి బతుకుతున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ కేంద్రమైన వరంగల్ మహా నగరాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రంలోని సగభాగం ప్రజలకు ఉపాధి కేంద్రంగా మారుతుందని వారు స్పష్టం చేశారు. పోరాటాలకు కేంద్రమైన వరంగల్ మహానగరాన్ని కాపాడుకోవడానికి మరోపోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. రెండు జిల్లాల్లోని వివిధ రంగాలకు చెందిన వారిని ఏకం చేసి ప్రస్తుత ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా రెండు జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వివరిస్తామని తెలిపారు.

ఈ చర్చా గోష్ఠిలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, టీజేఎస్ నేత చిల్లా రాజేంద్రప్రసాద్, ప్రజా సంఘాల నేతలు కర్రా యాదవరెడ్డి, కోండ్ర నర్సింగరావు, సోమ రాంమూర్తి, కూనూరు రంజిత్‌గౌడ్,ఎండీ రాజ్‌మహ్మద్, ఐతం నగేష్, డాక్టర్ అశోక్‌రెడ్డి, రాచకొండ ప్రవీణ్‌కుమార్, నలిగంటిచంద్రమౌళి, దారం జనార్ధన్, డాక్టర్ గిరిజా రాణి, పల్లపు సమ్మయ్య, సారంపెల్లి వాసుదేవరెడ్డి, సోమిడి శ్రీనివాస్, బొట్ల చక్రపాణి, తాడిశెట్టి క్రాంతికుమార్, నున్న అప్పారావు, కేడెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

వరంగల్ క్రైం, ఆగస్టు 3: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన పూజారి సందీప్ అనే యువకుడిపై కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈనెల 1వ తేదీన పెగడపల్లి డబ్బాల సమీపంలోని సుందరయ్యనగర్‌కు చెందిన పూజారి సందీప్ అతడి పక్క గృహంలో నివాసం ఉండే బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో యువకుడు ఈ సంఘటనకు పాల్పడ్డాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సందీప్‌ను అరెస్టు చేసి పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రవిందర్ తెలిపారు.



WANTED TEACHERS
★ Wanted Teachers to Teach 1st to 5th. Eng, Maths. 6th to 9th Maths, Wardens, Cooks, AVS High School, DJS Ramaram, Warangal. Cell : 9848672108, 9848181976
AJW-5710

WANTED TEACHERS
★ To Teach 1st to 7th English and Social Studies, Sunrise Grammar High School, Shanthi Nagar, Warangal. Cont : 9849732566, 9963224527
AJW-188180

WANTED
★ To teach English & Hindi from 1st to 6th Class Teachers Wanted. Well Expe & English Fluency Must. RATNAM HIGH SCHOOL, Rangashaipet, Wgl. Cell : 9441412898
AJW-188396

WANTED
★ Wanted Teacher & Telecallers Math's to teach up to 8th Class. Part Time / Full Time / Residential. Salary : 10000/- Near KUC, HNK. Cont : 9849157056
AJW-188384

WANTED TEACHERS
★ To Teach Pre-Primary (Good at English) Substitute Teacher (Male / Female) Ayahs Avanthi High School, Beside : Zoo Park, hunter Road, HNK. Cell : 9666024024, 9666025025
AJW-27624

WANTED
★ Wanted Teachers Social Studies (HS) PET, Fluency in English is a must. Daffodils High School, Subedari, HNK. Cell : 9885850508
AJW-188390

JOBS / WANTED
★ RK INFRA STRUCTURE, DTCP-LAOUT & FARMLANDS, HANUMAKONDA లో పని చేయుటకు స్త్రీ/పురుషులు Agents / Tele Callers. వెంటనే కావలెను. సం.ప్ర॥ 8019868773
AJW-5716

WANTED
★ పత్తి సెంటర్ HNKలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్-1 మహిళ అర్జెంట్ కావలెను. 10th PASS అయి జీతం 8000 ఇవ్వబడును. సెక్యూరిటీ గార్డ్గా గవర్నమెంట్ లేదా ప్రైవేట్ సంస్థలో అర్హత పొందినవారు కావలెను. Email : syongo@gmail.com. Cont : 9948412093
AJW-199051

WANTED
★ Wanted MBBS Doctors, GNM and B.Sc Nursing Staff, Receptions, X-Ray Technicians, CT Technicians, Ward Boys for a Hospital at Hanumakonda. Cont : 9000282025, 9390672891, 8247478016
AJW-199006

WANTED
★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / వర్కులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663
AJH-4211

WANTED
★ Wanted Incharge / Principal with Fluency in English and Maths, Social for 1st to 7th and Preprimary Teachers. Masster High School. Fort Warangal. Cell : 8790720106
AJW-188311

WANTED
★ Wanted Sales Executives for RUDRA SCIENTIFIC LAB INSTRUMENTS, Hanamkonda. Qlf : Degree/Diploma/ 10+2, Freshers or 1-2 Years Exp. Attractive Salary + Incentives. Contact : 6303871845, 9902945663. Email : rudrascientificlab@gmail.com
AJW-188363

WANTED
★ ప్రముఖ ఆఫీసులలో పని చేయుటకు రిసెప్షనిస్ట్‌లు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 8000 - 10000/-. సం.ప్ర॥ 9440414616
AJW-199062

సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12000-15000. సం.ప్ర॥ 8688072125
AJW-199063

FLATS FOR SALE
★ వరంగల్ దేశాయిపేట రోడ్ సూర్యబార్ పక్కలేన్ ఏరకిలా వగర్ మెయిన్ రోడ్‌లో 3BHK కొత్త ఫ్లాట్స్ (1600/1800Sft) అమ్మకమునకు కలవు. సం.ప్ర॥ +91 9848225151, Whatsup No. +91 8519905644
AJW-17173

FLAT FOR SALE
★ 2 & 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No.II. Loan Facility Available. Cont : 7382332244, 7799320832
AJW-199055

FLAT FOR SALE
★ 3 BHK Flat for Sale East Facing 1445 Sft. in Prime Location fully furnished, Ground Floor, Balasamudram, Hanamkonda. Cont : 9849944273
AJW-199056

FLATS FOR SALE
★ 3BHK, 2676 Sft, Near DMart, Subedari Post Office, Hanamkonda & 2BHK, 1175 Sft, Police Colony, Basith Nagar, Hanamkonda. Contact : 8897221187
AJW-188367

PLOTS FOR SALE
★ 484 sq yard location Pensionpura, Thimmapur (H) near Navodaya school, Warangal Ph No.9912983198
AJM-12111

PLOT FOR SALE
★ హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ ప్రక్కన సాయిని గార్డెన్స్ దగ్గర లే అవుట్ ప్లాటు 605 గజాలు (66x83) LRS గజం : 35000/- West Face అమ్మబడును. Negotiable సం.ప్ర॥ 8008528525
AJW-199054

PLOT FOR SALE
★ ఖాజీపేట, సిద్దార్థనగర్‌లో ఇ.నెం. 1-1-939 గల 1500 చ॥గజాలు (West & North Face) ప్లాటు అమ్మబడును. సం.ప్ర॥ 7702745430
AJW-188389

PLOTS FOR SALE
★ వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగుళూర్ హైవే-షాద్‌నగర్, బాలానగర్, టోల్‌గేట్ దగ్గర 150 ఎకరాల మెగా వెంచర్‌లో DTCP వీర్ రెరా పర్మిషన్ కలిగిన ప్లాట్స్ గజం : 7000/- మాత్రమే. సం.ప్ర॥ 8074634557
AJW-199058

PLOT FOR SALE
★ మామునూర్‌లో కూడా లే అవుట్ రెండు దిశలా చౌరస్తా నుండి మరియు జ్యోతిభాపూలే ఆశ్రమ పాఠశాల ప్రక్క నుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పూరా దాంబర్ రోడ్డుపై సౌత్ ఫేసింగ్ 263 అమ్మకానికై కలదు. సెల్ : 9032111600.
AJW-199001

PLOT FOR SALE
★ వడ్డెపల్లి చర్చి, ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి రైల్వే గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ అనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేస్‌గల ప్లాట్ 200 గజాలు, (Full LRS కట్టిన ప్లాటు), సెల్ : 9849624814
AJW-188181

COMMERCIAL PLOTS FOR SALE
★ 230&416 Sq.Yds Commercial Plots at Arepally Main Road, 200(2)&400 Sq.Yds at Mettugutta in Madikonda, 500 Mt's from Hyd High Way for immediate Sale. Ph : 8374004227, 9700480658. W.App : 00971504441953
AJW-5719

LAND FOR SALE
★ ధర్మసాగర్ మండలం, బంజేరుపల్లి శివారులో సర్వేనెం. 63/C/2 లో 1 ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సం.ప్ర॥ 9849359714, 6309306757
AJW-188380

HOUSE FOR SALE
★ House for Sale Near Papaiahpet Maszid, Beside Lane of Pulluri Paints. North-West Corner Bit. 122 Sq.Yards. Udayagiri Amitha. Cont : 9652955199, 9581340262
AJW-2319

HOUSE FOR SALE
★ హన్మకొండ హంటర్ రోడ్‌లోని టెంపుల్ ట్రీస్ విల్లాస్ దగ్గర G+3, 2100 Sft, 3BHK బిల్డింగ్ ఫ్లోర్ వైజ్‌గా అమ్మబడును. సం.ప్ర॥ 9346402588
AJW-188428

3+2 స్కీం కలదు

కూడా లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును
★ హన్మకొండకు అతి దగ్గరలో కూడా లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. TR REAL ESTATE & PROPERTY SHOW ROOM, Thupakula Plaza, KU 100feet Road, HNK సం.ప్ర॥ 9533398666
AJW-199064

HOUSE FOR SALE
★ వరంగల్లు, నర్సంపేట రోడ్, లేబర్ కాలనీ బస్టాండ్ సెంటర్ నందు 200 చ॥గజముల స్థలములో Reconstruction చేయబడిన Two Bedrooms గల House దాని ముందు నెలకు రూ.20,000/- ఇన్‌కం గల మూడు షాపింగ్ షట్టర్సుతో సహా అమ్మబడును. సం.ప్ర॥ 9700563645
AJW-5717

ఇల్లు అమ్మబడును
★ వడ్డేపల్లి మసీదు దగ్గర గల షేక్ ఆరీఫ్ ఇల్లు నెం.2-8-229లో 106 చ॥గజాల విస్తీర్ణం గలది అమ్మబడును. సెల్ : 9063697360, 00966510012135 Whatapp Number.
AJW-188391

FOR SALE
★ Shope In Autonagar 45 Lakhs (Rs.9000/- Getting Rent). House in Kashibugga 45 Lakhs (Rs.6200/- Getting Rent) Cont : 9492199961
AJW-3112

LAND FOR SALE
★ భూపాలపల్లిలో 12 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్. 9912824104
AJW-199057

16500 Sq.Ft. TO-LET
★ 5500 చ॥గజ సింగిల్ ఫ్లోర్, మొత్తం 16500 చ॥గజ 3 అంతస్తులు. హాస్పిటల్స్‌కు మరియు కమర్షియల్ బ్యాంక్‌లకు కిరాయికి ఇవ్వబడును. కాకతీయ యూనివర్సిటీ 1వ గేటు ఎదురుగా, హన్మకొండ. సం.ప్ర॥ 9849385402
AJW-5722

TO-LET
★ Div. Centre మహబూబ్‌(స్టేషన్)లో Stn.Road లో MedPlus పక్కన 3+3 గదులు G+1 ఇల్లు రెంటుకు ఇవ్వబడును. Bank, Finance, Govt., Pvt. ఆఫీసులు, Any ShowRoom, Medical Shope, క్లినిక్స్ Etc., సం.ప్ర॥ 7702103341, 9553938599
AJW-5721

TO-LET
★ ఇ.నెం.6-2-295 హన్మకొండలోని కేర్ డయాబెటీస్ ప్రక్కన విజయ టాకీస్ ఎదురుగా మొదటి అంతస్తులో 1st Floor లో 2 BHK, 2nd Floor లో కమర్షియల్‌కు కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర॥ 8523834828
AJW-199065

TO-LET
★ REC పెట్రోల్ పంప్ (తారా గార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥అ॥ విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥అ॥ విస్తీర్ణములో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌తో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ షోరూంలకు, బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు కిరాయకు ఇవ్వబడును. సం.ప్ర॥ 9704445770, 8897678810
AJW-188445

సాయి సేవా ట్రస్టు (వృద్ధాశ్రమము)
★ హన్మకొండ, వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సం.ప్ర॥ 9848444020, 9110551507
AJW-188437

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటీ

CHANGE OF NAME
★ I, KARUNAKAR REDDY EDLA (Old Name) H.No. 1-208/A, Mallampalli, Mulugu, T.G. have changed my name from KARUNAKAR REDDY EDLA TO KARUNAKAR REDDY ADLA (New name), S/o. MOHAN REDDY ADLA in all my Records.
AJW-188395

CHANGE OF NAME
★ I, FASIUDDIN QUADRI SYED (Old Name) H.No. 25-8-152, Bapuji Nagar Kazipet, Hanumakonda, T.G. have changed my name from FASIUDDIN QUADRI SYED TO SABER FASIUDDIN QUADRI SYED (New name), S/o. NAJIMUDDIN QUADRI SYED in all my Records.
AJW-188395

CHANGE OF NAME
★ I, RAJESH PONNI (Old Name) H.No. 5-86, B.C. Colony, Ghanpur Station, Jangaon, T.G. have changed my name from RAJESH PONNI TO RAJESH PONNA (New name), S/o. MALLAIAH PONNA in all my Records.
AJW-188395

బిల్డింగ్ పేయింటింగ్స్, వాటర్ ప్రూఫింగ్
★ బిల్డింగ్‌లకి పెయింట్స్, పుట్టి, టెక్చర్, పాలిష్, రాయల్ ప్లే, క్లైనింగ్స్, స్టెన్సిల్స్ మరియు బిల్డింగ్ లీకేజీ, వాటర్ ప్రూఫింగ్ సమస్యలు టెక్నికల్ వర్కర్స్‌తో చేయబడును. సం.ప్ర॥ 9959241616
AJW-188174

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-199060

అంజనీ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, స్లాబ్, టెర్రస్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవం గల టెక్నీషియన్స్‌తో 10 సం॥ గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్.9391324850
AJH-434

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ ప్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్‌రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.9032541833
AJH-002551

గూడ్స్ వెహికిల్ అమ్మబడును
★ అశోక్ లే ల్యాండ్ పాట్నర్ గూడ్స్ క్యారియర్ BS4 2018 మోడల్ కంటెయినర్ బాడీ, మంచి కండీషన్ గల వెహికిల్ అమ్మబడును. సం.ప్ర॥ 8142141234
AJW-199059

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3 : జిల్లా కేంద్రంలోని పాతబజారులో ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు టౌన్-1 ఏఈ సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందినగర్, గుండ్లకుంటకాలనీ, ఆర్టీసీ కాలనీ, గిరిప్రసాద్‌నగర్, ఎల్‌బీజీనగర్, రాహుల్‌నగర్, కంకరమిల్, చిట్యాల గోపయ్యనగర్, ఏటిగడ్డతండా, రాంచంద్రాపురం కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, బతుకమ్మ విగ్రహం ఏరియా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్నేహనగర్, ఆకుల లక్ష్మయ్యకాలనీ, అంబేద్కర్ కాలనీ, ఈదులపూసపల్లి రోడ్డుల్లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

● కొత్తబజారులో పులిగోపాల్‌నగర్, బంధం చెరువు, రెడ్డిబజార్, ప్రభుత్వ ఆస్పత్రి, రామమందిరం ఏరియా, కురవి గేట్, అయ్యప్పనగర్, సాలార్‌తండాల్లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏఈ నవ్యశ్రీ తెలిపారు. దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● మానుకోట డీఎస్పీ తిరుపతిరావు


మాట్లాడుతున్న తిరుపతిరావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు3 : సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. మహబూబాబాద్‌లోని గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్‌లో శనివారం షీటీం, సైబర్ భరోసా ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఏమైనా ఫోన్‌కాల్స్, వాట్సాప్ కాల్స్‌వస్తే వాటిని ఎత్తవద్దని సూచించారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100 షీటీంకు ఫోన్ చేయాలన్నారు. పాఠశాల డైరెక్టర్లు రీనా గోపీకృష్ణ, రజితామాధవ్, కమ్మగాని కృష్ణమూర్తి, క్రైంబ్రాంచి సీఐ వెంకటేశ్వర్లు, షీటీం ఎస్సై సునంద, ఆనందం, అరుణ, సాహిత్య, సుప్రజ పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీల అమలుకు ఉద్యమాలు'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. మానుకోటలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆరు గ్యారెంటీల అమలుకు ముద్రించిన కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా తెల్ల రేషన్‌కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వారికి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిస్థలంలేని వారికి ఇంటిస్థలం కేటాయించాలన్నారు. రైతు రుణమాఫీలో అనేక లోపాలు ఉన్నాయని, అర్హులైన రైతుల కూడా రుణమాఫీ కావడంలేదని చెప్పారు. బిల్లకంటి సూర్యం, భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, సురేందర్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'ను సక్సెస్ చేయాలి

● మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న పాల్వాయి రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్‌టౌన్, ఆగస్టు 3 : స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతానికి కృషి చేయాలని స్థానిక మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మునిసిపల్‌కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనంఐదురోజుల కార్యక్రమాలపై శనివారంసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 5న మునిసిపల్ పరిధిలోని అన్నివార్డుల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి 9వరకు విజయవంతంగా నడిపించాలని చెప్పారు. ఐదు రోజులపాటు ప్రభుత్వం సూచించిన పనులను చేపట్టాలని కోరారు. కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, మునిసిపల్ ఫ్లోర్‌లీడర్లు బి.అజయ్‌సారథిరెడ్డి, సూర్నపు సోమయ్య, మెప్మా డీఎంసీ విజయ, వైద్యాధికారి రమ్య, హెచ్‌ఈవో వొబిలిశెట్టి రామకృష్ణ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది ప్రవీణ్, కిషోర్, కరుణాకర్, రాజేష్, క్రాంతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా


ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మొక్కను అందజేస్తున్న ఈఈ భీమ్లా

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 3 : పట్టణంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను రోడ్లు, భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) బానోత్ భీమ్లా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో ఇక్కడ పని చేసిన ఆర్‌అండ్‌బీ ఈఈ తానేశ్వర్ సత్తుపల్లి జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో కొత్తగూడెంలో పని చేస్తున్న బానోత్ భీమ్లా మానుకోటకు వచ్చారు. ఆయన ఈఈగా బాధ్యతలు స్వీకరించారు. అసెంబ్లీ సమావేశాలల్లో పాల్గొని మానుకోటకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్‌ను శనివారం భీమ్లా మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. మానుకోట నియోజకవర్గ పరిధిలోని ఆర్‌అండ్‌బీ రోడ్ల అభివృద్ధిపై చర్చించారు.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సాయిముఖేష్



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3 : బీజేపీ అనుబంధ ఎస్సీ మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తొర్రూరుకు చెందిన తూర్పాటి సాయిముఖేష్‌ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సాయిముఖేష్ గతంలో భజరంగదళ్, బీజేపీ పార్టీలో అనేక పదువులు చేపట్టి పార్టీ పటిష్టతకు పనిచేశారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి మహబూబాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా నియమించినట్లు చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి సాయిముఖేష్ కృతజ్ఞతలు తెలిపారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

● మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి


ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న యాళ్ల మురళీధర్‌రెడ్డి

గూడూరు, ఆగస్టు 3 : సమాజసేవలో ప్రతీ ఒక్కరు భాగస్వాములుకావాలని లయన్స్‌క్లబ్ మానుకోట శాఖ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అన్నారు. అప్పరాజుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాములుతండా, జగన్నాయకులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌తో పాటు పాఠశాలకు సౌండ్‌బాక్స్ స్పీకర్‌ను అందించారు. వసుధ ఫౌండేషన్ సహకారంతో స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు అప్పరాజుపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి ధూప, దీప నైవేద్యానికిగాను లయన్ మెంబర్ మాధవపెద్ది వెంకట్‌రెడ్డి రూ.15 వేలను అందించారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, జోన్ చైర్మన్ రావుల రవిచందర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ అనుమాల సిద్ధార్థ్, అనుమాల వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రెడ్డి, రమేష్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ఎల్లప్పుడు కృషి చేస్తా

● మాజీ సర్పంచ్ విజితరవిచందర్‌రెడ్డి


తాళ్లపూసపల్లిలో మాట్లాడుతున్న విజితరవిచందర్‌రెడ్డి

కేసముద్రం, ఆగస్టు 3 : తాళ్లపూసపల్లి గ్రామాభివృద్ధి అధికారంతో సంబంధం లేకుండా ఎల్లవేళలా తాను కృషి చేస్తానని తాజామాజీ సర్పంచ్ రావుల విజిత రవిచందర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో శనివారం ఇటీవలె పదవీవిరమణ పొందిన సర్పంచ్‌తో పాటు పాలకమండలికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకమండలిని ఘనంగా సన్మానించారు. మాజీవైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, హెచ్‌ఎం కోట కనకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను పూర్తి చేయాలి

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మార్చి 2025 నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూటీని సమర్థవంతగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్టు సిస్టంను అధికారులకు అందిస్తామని తెలిపారు. 2020 నాటి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి నష్టం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడా ప్రభుత్వభూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాల్వలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు దాదాపు 20 లక్షలకు పైగా ఉన్నాయని, వీటి స్క్రూటీని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 20 లక్షల ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను నాలుగు దశల్లో స్క్రూటీని ఉంటుందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ముందుగా సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్‌లైన్‌లో ఫిల్టర్ చేసి ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్‌లతో చెక్‌చేసి 2,05,562 దరఖా స్తులను గుర్తించి దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. మిగిలిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీని కోసం పంపామని పేర్కొన్నారు. ఈ వీసీలో మానుకోట నుంచి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు నర్మద, నర్సింహామూర్తి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

'వర్గీకరణపై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం'

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 3 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మానుకోట జిల్లాకు చెందిన మాదిగహక్కులదండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం రామకృష్ణ అన్నారు. న్యూఢిల్లీలో మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాతఅంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దర్శనం ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు కలిసి పార్లమెంట్‌లో కేంద్రప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ సాధన బిల్లును చట్టరూపంలో ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం రాష్ట అధ్యక్షుడు కొంగర శంకర్,శ్యామన్న, రాజనర్సు, నరేష్, చాణక్య, డి. నరేంద్ర, శంకర్, రాంబాబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


కేసముద్రంలో సీఎం , మంద కృష్ణమాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


న్యూఢిల్లీలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాదిగ హక్కుల దండోరా నేతలు

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

● కేసముద్రం : ఎస్సీ వర్గీకరణ కేసులో సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలెపాక నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాల్వాయి మల్లేష్, జల్లె యాకాంబ్రం, మాజీ సర్పంచ్ ఐతె సారయ్య, మందుల కృష్ణమూర్తి, జల్లంపల్లి శ్రీనివాస్, మిట్టగడుపుల యాకయ్య, చింతకుంట్ల యాదగిరి, వేల్పుగొండ ఎల్లయ్య, సోమారపు శ్రీరాములు, చెడుపల్లి ఎలెందర్, పానుగంటి విష్ణువర్ధన్, యాకూబ్ పాల్గొన్నారు.

రైతులు విద్యుత్ భద్రతలు పాటించాలి

(5వ పేజీ తరువాయి)

మండలంలోని కల్వలలో శనివారం 'విద్యుత్ శాఖ-పొలంబాట' కార్యక్రమంలో భాగంగా విద్యుత్ భద్రతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మోటార్లు, ఉపకరణాలకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకుంటే విద్యుదాఘాతానికి గురికాకుండా ఉంటుందని అన్నారు. వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసిటర్లు ఏర్పాటు చేసి ఉపయోగించి రైతులకు ప్రత్యక్షంగా వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాసులు, ఏఈలు శశిధర్, రత్నం, రాజు, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, తరాల వీరేష్, విద్యుత్ సిబ్బంది శ్రీను, యశ్వంత్, పరమేష్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

- **29 మందిపై పోలీసుల కేసు నమోదు**
- **8,330 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం**
- **272 లీటర్ల సారాయి, నల్లబెల్లం స్వాధీనం**
- **ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్**

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3 : జిల్లా వ్యాప్తంగా శనివారం తెల్లవారుజాము నుంచి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 8330 లీటర్ల బెల్లంపానకం ధ్వసం చేసి, 272 లీటర్ల గుడుంబా, 50 కిలోల నల్ల బెల్లం, 272 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకుని ఇందుకు బాధ్యులైన 29 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. గుడుంబా వలన జరిగే నష్టంపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, గంజాయి, గుట్కా, బాల్యవివాహాలు, లైంగికదాడులకు పాల్పడితే కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలు ద్వారా కఠినమైన శిక్షలు ఉంటాయని చెప్పారు. ఈ దాడుల్లో సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


పంతులుతండాలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గుడుంబా, బెల్లంపానకం

'మునిసిపాలిటీలను నిర్వీర్యం చేసిన బీఆర్‌ఎస్ సర్కార్'

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 3 : రాష్ట్రంలో పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో మునిసిపాలిటీల అధికారాలను హరించి, వాటికి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి విమర్శించారు. మహబూబాబాద్ వీరభవన్‌లో సీపీఐ పట్టణ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో గత మునిసిపల్ చట్టాన్ని మార్చేసి నూతన మునిసిపల్ చట్టం-2019ను తీసుకువచ్చి పాలకవర్గ హక్కులను హరించే విధంగా చేసిందన్నారు. మునిసిపాలిటీ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగకుమార్, రేషపల్లినవీన్, సాంబలక్ష్మి, శ్రావణ్, రవీందర్, చిరంజీవి, యాకమ్మ, రాజకుమారి, పద్మ, శ్యాంప్రసాద్, ప్రవీణ్, పాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓబీసీ సభను జయప్రదం చేయండి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 3 : పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో ఈ నెల 7న జరిగే అఖిల భారత ఓబీసీ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతోజు ఓంకార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం చలో అమృత్‌సర్ అఖిలభారత ఓబీసీ మహాసభ వాల్‌పోస్టర్లను శనివారంఆవిష్కరించారు. శ్రీనివాస్, శివప్రసాద్, వెంకటేష్, చంద్రశేఖర్, రఫిక్, కుమార్, రామకృష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

ఏఈవోల బదిలీలపై ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 3 : జిల్లాలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారుల (ఏఈవో)ల బదిలీలపై శనివారం మహబూబాబాద్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఆధ్వర్యంలో ఏఈవోల బదిలీలపై వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఏఈవోలకు బదిలీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఏడీఏలు లక్ష్మీనారాయణ, శోభన్‌బాబు, వ్యవసాయశాఖ కార్యాలయ సూపరిండెంట్ నాగరాజుతో పాటు జిల్లాలోని ఏఈవోలు, అధికారులు పాల్గొన్నారు.

'మల్బరీ సాగు లాభదాయకం'

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 3 : మల్బరి సాగు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. మల్బరీ తోటల సాగుపై పట్టుపరిశ్రమ అధికారులు, అయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారులతో శనివారం ఆయన మహబూబాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడి చేసి మల్బరి తోటల విస్తరణకు నిత్యం అందరు కలిసి పనిచేయాలని, అందుకోసం ప్రతీ గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. మల్బరి సాగుపై దృష్టిపెడితే నెలనెలా స్థిరమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ సమావేశంలో రైతులు సరస్వతి, జనార్ధన్, పట్టు పరిశ్రమ అధికారులు రాజయ్య, బి.వెంకన్న, అయిల్‌ఫెడ్ అధికారి మమత, అశోక్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

మరిపెడ రూరల్, ఆగస్టు 3 : విద్యుదాఘతంతో పాడిగేదె మృతి చెందిన ఘటన వీరారం రెవెన్యూ పరిధిలోని బాల్యతండా జీపీలో శనివారం చోటు చేసుకుంది. గిరిజన రైతు బోడ అమర్‌సింగ్‌కు చెందిన పాడిగేదె పొలంలోకి మేతకు వెళ్లింది. పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫారం అతితక్కువ ఎత్తులో ఉండడంతో మేతకు వెళ్లిన పాడి గేదె కరెంట్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 80 వేల విలువచేసేపాడిగేదె మృతి చెందడంతో రైతు అమర్‌సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం నిరుపేద రైతుకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత : విద్యుత్ డీఈ

నర్సింహులపేట, ఆగస్టు 3 : విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని డీఈ మధుసూదన్ అన్నారు. కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ, జయపురం, బొజ్జన్నపేట గ్రామాల్లో పొలంబాట కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యుత్ ప్రమాదాలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ పాండునాయక్, సబ్ ఇంజనీర్ హరీష్‌కుమార్ లైన్‌మెన్ మంగీలాల్, జేఎల్‌ఎం సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీజేపీ నాయకుల పిలుపు

పెద్దవంగర, జూలై 3 : ప్రధాని మోదీ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములుగౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అన్నారు. శనివారం పెద్దవంగరలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేస్తూ బీజేపీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మెరుగు సందీప్‌ను ఎన్నకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిని ఝాన్సీ, భాస్కర్, రమేష్, ముఖేష్, శంకర్, శ్రీకాంత్, కిరణ్, కుమార్, శ్యామ్, రాజు, హరీష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

తొర్రూరు, ఆగస్టు 3 : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో అక్షరాభ్యాసం,అన్నప్రాసన, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. పత్తేపురంలో జరిగిన సెంటర్‌లో తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన బిడ్డకు వెంటనే వీలైనంత త్వరగా ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. దీనివల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కొంతమంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం, గుడ్డు, పాలు, పోషకాహారం లభిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం : సీపీఐ

కురవి, ఆగస్టు 3 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవిలోని సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుపుతున్న న్యాయ పోరాటానికి ఫలితం లభించిందన్నారు. ఈ పోరాటాన్ని సీపీఐ మొదటి నుంచి సమర్థిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. సుప్రీకోర్టు తీర్పుకనుగుణంగా అన్నిరాష్ట్రాలు వర్గీకరణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కర్నం రాజన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సురేష్


ఆడపిల్లలకు అండగా చట్టం

● జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3 : ఆడపిల్లలకు చట్టం ఎప్పుడు తోడుగా ఉంటుందని, చట్టపరంగా ఎలాంటి సహాయ సకారాలు కావాలన్నా న్యాయసేవాధికార సంస్థ తలుపులు తట్టవచ్చనిమానుకోట జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, హైస్కూల్‌లో శనివారం బాలికలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలకార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా, పోక్సో కేసులాంటి చట్టాలపై ప్రతీ విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

● తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత



మాట్లాడుతున్న సరిత

చిన్నగూడూరు, ఆగస్టు 3 : నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అక్షరాస్యత శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నతనంలో చేసే చిన్నచిన్న పొరపాట్లు కోలుకోలేని పరిస్థితులకు దారితీస్తాయని అన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. స్థానిక ఎస్సై ఝాన్సీ, వ్యవసాయ అధికారి వీరాసింగ్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజావాణిని వినియోగించుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 3 : కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, డివిజన్ పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని ఆర్డీవో నర్సింహారావు శనివారం తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆర్డీవో కార్యాలయంలో ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను అందజేయాలన్నారు. డివిజన్‌లోని అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

93.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 3 : జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 93.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బయ్యారం, మహబూబాబాద్, గంగారం, గూడూరు, కేసముద్రం మండలాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. కొత్తగూడలో 5.2, గంగారంలో 13.4, బయ్యారంలో 26.8, మహబూబాబాద్‌లో 19.4, గూడూరులో 7.8, కేసముద్రంలో 8.6, నెల్లికుదురులో 1.4, చిన్నగూడూరులో 3.4, మరిపెడలో 1.6, దంతాలపల్లిలో 2.2, తొర్రూరులో 2.2, పెద్దవంగరలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

రేపటి నుంచి 'స్వచ్ఛదనం-పచ్చదనం' షురూ

తొర్రూరు, ఆగస్టు3 : 'స్వచ్ఛదనం -పచ్చదనం' కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. శనివారం మునిసిపాలిటీ ఆవరణలో మునిసిపల్ సిబ్బంది ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీ, పట్టణంలోని అన్నివార్డుల్లో చేపడతామన్నారు. 6వ తేదీన తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, 7న మురికి కాలువలు, నీటి నిలువ ఉన్న ప్రాంతాలను శుభ్రపరచడం, 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధికుక్కల దాడులు నివారణ చర్యలు, ఆగస్టు 9వ తేదీ డ్రైడే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వార్డు అధికారి, కౌన్సిలర్, రిసోర్స్ పర్సన్‌గా ఉండి ఆయా వార్డుల్లో పనులు చేపడతారన్నారు. మునిసిపల్ మేనేజర్ కట్టస్వామి, సిబ్బంది, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● డోర్నకల్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములను చేయాలని ఇన్‌చార్జ్ జడ్పీ సీఈవో నర్మద ప్రభుత్వశాఖల అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలోఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం అవగాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీవో శ్రీనివాస్, ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, ఎంపీవో మున్వర్‌బేగ్, ప్రభుత్వ వైద్యులు సాద్విజ, సెర్ప్ ఏపీఎం శంకర్‌నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● పెద్దవంగర : అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదానం కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో బి.వేణుమాధవ్ ఆధ్వర్యంలో అయాశాఖల, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. డీపీఎం నళినీనారాయణ, ఏఈలు యాకుబ్, దయాకర్, స్వాతి, లక్ష్మి, ప్రవళిక, ఏపీఎం రమణాచారి, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● మరిపెడ : స్వచ్ఛదనం - పచ్చదనం ప్రోగ్రాంను అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని మరిపెడ మండల ప్రోగ్రాం అధికారి ఎ.కుమారస్వామి అన్నారు. మండల్ పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో విజయ అధ్యక్షతన జరిగిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సమీక్షలో ఎంపీవో సోమ్లానాయక్, సీడీపీవో ఎల్లమ్మ, ఏపీవో మంగమ్మ, ఏపీఎం రాములు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

● చిన్నగూడూరు : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేక అధికారి వరలక్ష్మి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎంపీడీవో రామారావు ఎంపీవో రజిత, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


గార్ల వైన్‌షాపులో చోరీ


గార్ల, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని డోర్నకల్ రోడ్డులో ఉన్న శ్రీరామ వైన్స్‌లో శుక్రవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి, షాపులోని నిల్వఉన్న రూ.3వేలు, ల్యాబ్‌ట్యాప్ దొంగిలించినట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు. శనివారం పోలీసుల కథనం ప్రకారం. శ్రీరామ వైన్స్‌లో తాళాలు పగులగొట్టి సీసీ కేమెరాలను సైతం ధ్వంసం చేసి ఈ చోరీకి పాల్పడ్డారని ఎస్సై తెలిపారు. షాపు నిర్వాకుడు ఆర్వపల్లి శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

సిబ్బందిని నియమించాలి

గార్ల, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ సీహెచ్‌సీ ఆస్పత్రిలో డాక్టర్లతో పాటు సరైన సిబ్బందిని నియమించాలని కోరుతూ శనివారం మండల ఐద్వా, సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సుజాత, కవిత, సత్యవతి అంబటి వీరస్వామి, వీరభద్రం పాల్గొన్నారు.

కురవి మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గం ఎన్నిక


జి.శ్రీశైలం కార్యదర్శి


పి.సురేందర్ అధ్యక్షుడు

కురవి, ఆగస్టు 3 : మండలం గ్రామీణ వైద్యుల సం క్షేమ సంఘం నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. మండల అధ్యక్షుడిగా పి.సురేందర్, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడిగా యాకయ్య, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్, రాంమ్మూర్తి, మదార్, వీరేశం, ట్రెజరర్‌గా రాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, భిక్షపతి, గణేష్‌ను ఎన్నుకున్నట్లు చెప్పారు.

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మోతీలాల్

గూడూరు, ఆగస్టు 3 : బీజేపీ అనుబంధ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఏపూరు గ్రామానికి చెందిన వాంకుడోతు మోతీలాల్‌నాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కల్యాణ్‌నాయక్ శనివారం తెలిపారు. మోతీలాల్‌నాయక్ గతంలో గూడూరు ఎంపీటీసీగా, సర్పంచ్‌గా, గూడూరు మండల బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం మోతీలాల్‌కు గిరిజన మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రెయిన్‌కోట్‌ల పంపిణీ

గూడూరు, ఆగస్టు 3 : గూడూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 22 మంది సిబ్బందికి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ ఆర్థిక సహకారంతో మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్ల చేతుల మీదుగా రెయిన్‌కోట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షంలో సిబ్బంది తడవకుండ రెయిన్‌కోట్‌లను అందించడం జరిగిందన్నారు. నాయకులు శ్రీపాల్‌రెడ్డి, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, యలమందల శ్రీనివాస్, సూర శ్రీను, హుస్సేన్, రాములు, జోగయ్య, ఆదినారాయణ, శ్రీను, కిషన్, సోమన్న,రవి, వీరస్వామి, కృష్ణ, వెంకన్న, ఖాసీం, వీరమల్లు పాల్గొన్నారు.

'కోతలు లేకుండా కరెంట్ సరఫరాను అందించేందుకు కృషి'

గూడూరు, ఆగస్టు 3 : కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందించేందుకు కృషి చేస్తామని ఎస్‌ఈ నరేష్ అన్నారు. గూడూరు మండలం అయోధ్యపురంలో విద్యుత్ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. డీఈ విజయ్‌కుమార్, హరిప్రసాద్, కవిత, రమేష్, అమ్ములు పాల్గొన్నారు.